

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కోవూరు,అక్టోబర్14 ప్రభాతవార్త :** బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మూడు రోజులు పాటు భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల అధికారులతో మాట్లాడి తుఫాన్ ప్రభావం వలన ముప్పు వాటిల్లకుండా గండ్లు పడి బలహీన స్థితిలో ఉన్న కాలువలను, చెరువులను గుర్తించి వాటిపై అధికారులు కూడా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు , ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులు కూడా సూచించడం జరిగిందని నాయకులు కూడా వర్ష ప్రభావిత ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

## కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా బాధితులకు పరిష్కారం : మేయర్



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 14,ప్రభాతవార్త :** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా బాధితులకు సత్వర స్పందన అందించి అవసరమైన సహాయ సహకారాలను అందించనున్నామని మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలిపారు.కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా అందుతున్న సహాయక చర్యలను మేయర్ సోమవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా 13 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని,లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించేందుకు సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు.జేసిబి ల సహాయంతో డ్రైను కాలువల్లో పూడికతీత పనులను జరిగేలా పర్యవేక్షించనున్నామని మేయర్ చెప్పారు.లోతట్టు ప్రాంతాలు వారు వర్షాల నేపథ్యంలో స్థానికంగా సమస్యలు ఏర్పడితే 0861 2356777,08612316777 నెంబర్లకు సమాచారం అందించి నగర పాలక సంస్థ నుంచి తగిన సహాయం పొందాలని మేయర్ సూచించారు.అవసరమైన ప్రాంతాలకు మంచినీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ప్రజలంతా వర్షాలకు ఇండ్లలోనే ఉండి రక్షణ పొందాలని అవసరమైన సమయంలో మాత్రమే బయట సంచరించాలని మేయర్ సూచించారు.అనంతరం హెల్ప్ లైన్ కి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే తగిన సహాయ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రత్యేక బృందాలతో పనులు : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 14,ప్రభాతవార్త :** పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వర్షపు నీరు ప్రధాన రోడ్ల పై నిల్వ ఉండకుండా కమిషనర్ సూర్యతేజ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కెవి ఆర్ పెట్రోల్ స్టేషన్ నుంచి మెయిన్ రోడ్డులోని ట్రంక్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో వరద నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న దుకాణాల మెట్లు,ర్యాంపులు ఇతర చిన్న చిన్న నిర్మాణాలను జేసిబి యంత్రాల సహాయంతో తొలగించారు.వర్షపు నీరు రోడ్లపై నిల్వవుండకుండా అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని అధికారులు,సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.డ్రైను కాలువల్లో వర్షపు నీటి ప్రవాహానికి అంతరాయాలు లేకుండా అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ సర్యవేక్షిస్తున్నామని,వాహన చోదకులకు ఇబ్బంది లేకుండా నిరంతరం అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్,ఈ.ఈ రహంతు జానీ సిబ్బంది పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాన్ని పర్యవేక్షించిన కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ



**గుడ్లూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి కందుకూరు నియోజకవర్గంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా నియోజకవర్గం లోని ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుడ్లూరు మండలంలోని సాలిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని అధికారులు సబ్ కలెక్టర్ శ్రీ పూజ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు తహశీల్దార్ స్వర్ణ, గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌మంగారావు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఎస్సై వి.వెంకటరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సున్నపుబట్టి వద్ద డివైడర్‌ను ఢీకొట్టిన కారు.! ఒక వ్యక్తి మృతి!





**దగదర్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రం నుండి తిరుపతికి వెళ్తున్న కారు దగదర్తి మండలం సున్నపుబట్టి వద్ద కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన వున్న డివైడర్‌ని సోమవారం ఢీకొట్టింది. ఈ కారులో ప్రయాణిస్తున్న కె.సారయ్య (70) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తెలంగాణా రాష్ట్రంలోని ఉప్పల గ్రామానికి చెందిన వ్యక్తి. ఈ కారులో ఆయనతో పాటు ప్రయాణిస్తున్న కుమారుడు, కోడలు, చిన్నపిల్లలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దగదర్తి ఎస్ఐ జంపన్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నెల్లూరు నగర ప్రజలకు అప్రమత్తంకండి : చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాకు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నెల్లూరు జిల్లా ప్రజలకు మరి ముఖ్యంగా నెల్లూరు నగర నియోజకవర్గ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. తుఫాను సమయంలో తీవ్రమైన పెనుగాలులు వీచే అవకాశం ఉంది, పిడుగులు పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా వుండి అసరమైతే తప్ప ఇంట్లో నుంచి బయటికి వెళ్లకుండా మరి ముఖ్యంగా కరెంటు స్తంభాలు, సెల్ ఫోన్ టవర్స్ చెట్ల కింద ఉండకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉంటూ జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా వుండాలని కోరారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలను అప్రమత్తం చేసి తుఫాను వలన ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా వారిని కాపాడాలని పిలుపునిచ్చారు.

## ఇది కాలువే.. చెత్త కుండీ కాదు



**కోవూరు,అక్టోబర్14 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్ 1వ వీధిలో దుంపల కాలువకు సంబంధించి చీలి కాలువ ఇటీవల కాలంలో పూర్తిగా ఆక్రమణలకు గురి కావడంతో సోమవారం కురిసిన అకాల వర్షాలకు ఈ కాలువ గుండా నీరు ప్రవహించే పరిస్థితి లేక ఆ నీరంతా రోడ్లపై పొంగి ప్రవహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఆ కాలువను చుట్టుపక్కల ప్రాంతాల వారు చెత్త కుండీగా వాడుకోవడంతో ఫలితంగా ఈ కాలువ పూర్తిగా చెత్తతో నిండిపోయింది. ఇప్పటికైనా సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు కానీ, పంచాయతీ అధికారులు కానీ స్పందించి ఈ కాలువకు పూర్తిస్థాయిలో పూడిక తీస్తే ఇటువంటి వర్షాకాలం సమయంలో మురుగునీరురోడ్లపై ప్రవహించే పరిస్థితి తప్పుతుందని స్థానికులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే దగుమాటిని కలిసిన డ్వామా పిడి గంగాభవానీ



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెం కట కృష్ణారెడ్డిని సోమ వారం డ్వామా పిడి గంగాభ వానీ మ ర్యాదపూ ర్వకంగా కలి శారు. ఎమ్మెల్యే దగు మాటిని సత్కరించి పూల మొక్క అందజేశారు.

## అప్రమత్తంగా ఉండండి : రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా 14,15,16వ తేదీల్లో విస్తారంగా వర్షాలుంటాయని అధికారులు, ప్రజలు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సూచించారు. నగరం లోని గోమతి నగర్‌లో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయం నుండి నారాయణ మాట్లాడుతూ తుఫాన్ వల్ల ముప్పు వాటిల్లకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు మున్సిపల్ వ్యవస్థ, కార్పొరేషన్ వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ, పోలీసు వ్యవస్థ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు 24/7 అప్రమత్తంగా ఉండాలని మంత్రి నారాయణ సూచించారు. కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్‌లు ఏర్పాటు చేసి అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలన్నారు. వర్షాలు కురవనున్న నేపథ్యంలో గండ్లుపడే కాలువలు,గట్లను గుర్తించి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల పై దృష్టి సారించాలని సూచించారు. ప్రధానంగా వర్షపు నీటి ప్రవాహానికి సంబంధించి సైడు కాలువల్లో సీల్ట్ తీసేందుకు ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా కూడా వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడా ఏ సమస్య వచ్చినా వెంటనే నివారణ చర్యలు చేపట్టేందుకు, ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రస్తుత విపత్తుల సమయంలో తాను 24/7 అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు మంత్రి నారాయణ సూచించారు. అధికారులను అప్రమత్తం చేశారు.

## అట్టహాసంగా మద్యం దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ

**జిల్లాలో 182 మద్యం దుకాణాలకు 3872 మంది టెండర్లు దాఖలు**

**మొత్తం 182 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా 182 మందిని ఎంపిక**

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**







**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ఓ. ఆనంద్ వెల్లడించారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బ కళాక్షేత్రంలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడిప్ ప్రక్రియను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 8 గంటల ప్రారంభమైన లక్కీడిప్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భారీగా చేరుకున్న టెండరు దరఖాస్తుదారులతో కళాక్షేత్రం కిటకిటలాడింది. ప్రశాంతంగా నిర్వహించిన దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ మధ్యాహ్నం నిర్వహించిన దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. రెండు టేబుళ్లను ఏర్పాటు చేసి ఒక్కొక్క టేబుల్ వద్ద ఇద్దరు వీడియా గ్రాఫర్లతో పూర్తి ప్రక్రియను పర్యవేక్షించనట్లు చెప్పారు. ఆయా షాపులకు టెండర్లు దాఖలు చేసిన దరఖాస్తుదారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరును ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 182 మద్యం దుకాణాలకు 3872 మంది టెండర్లు దాఖలు చేయగా 182 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా 182 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ లక్కీడిప్ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయుడు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, డిపో సూపరింటెండెంట్ ఆయోషా బేగం, ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకూడదు : మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త** రాష్ట్రంలో తుఫాను ప్రభావం వల్ల భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి తుఫాను నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల పై నెల్లూరు మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా వర్షాల వల్ల ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఈ నెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని అని చెప్పారు. రాష్ట్రంలో మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో కాలువలు శుభ్రం చేయాలని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల నుండి కాలువలు ద్వారా ప్రవహించే నీటిని చివరి వరకు కూడా ప్రవహించే విధంగా ఆక్రమణ లేకుండా చూడాలని ఆయన అధికారులు ఆదేశించారు. పట్టణం నుండి ప్రవహించే కాలువలు కాలువలో కలిసే చోట విశాలంగా ఉండే విధంగా అడ్డుకట్టలు లేకుండా చూడాలన్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అవసరమైన ఆహారం, త్రాగునీరు, పాలు సరఫరా చేయాలని ఆయన సూచించారు.

## నెల్లూరు భారీ వర్షాలు నేపథ్యంలో ముందస్తు చర్యలు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున జన జీవనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల ప్రభావం, చేపట్టిన ముందస్తు చర్యలపై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఓ మోస్తారు వర్షాలు కురుస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, పోలీసు అధికారులను అప్రమత్తం చేశామన్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు, పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. 161 బోట్లు సముద్రంలో వేటకు వెళ్లగా అన్ని బోట్లను కూడా తిరిగి రప్పించి, 650 మంది మత్స్యకారులను సురక్షితంగా వెనక్కు రప్పించినట్లు కలెక్టర్ చెప్పారు. అల్పపీడనం తుపానుగా మారితే ప్రజలను సురక్షితంగా తరలించేందుకు 146 పునరావాస కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు. ఒకటి, రెండు రోజుల్లో అవసరాన్ని బట్టి 9 మండలాల్లో 42 గ్రామాల్లో ఈ కేంద్రాల ఏర్పాటుకు అన్ని ముందస్తు చర్యలు చెపట్టామన్నారు. సోమశిల, కండలేరు జలశయాలకు ఎటువంటి ప్రమాదం లేదని చెప్పారు. సోమశిలకు వరద ప్రవాహం పెరిగితే ముంపునకు గురయ్యే 127 గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేశామని, ఎప్పటిప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ రెవెన్యూ అధికారులకు ఆదేశిలిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదని కలెక్టర్ చెప్పారు. పెన్నా నది పరివాహక ప్రాంతంలో పెన్నా రక్షణ గోడలను పరిశీలించాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చామని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎదుర్కొనేందుకు ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. పూరిళ్లలో వున్న ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సమీపంలోని సురక్షితమైన భవనాల్లోకి వెళ్లేందుకు సిద్ధంగా వుండాలని చెప్పారు. ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వెంకటగిరిలో ఒక ఎన్‌డిఆర్ఎఫ్ బృందం, నెల్లూరులో ఒక ఎన్‌డిఆర్ఎఫ్ బృందం అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లా ప్రజలెవ్వరు భయపడాల్సిన అవసరం లేదని మరో మూడు రోజులు మాత్రం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## తుఫాన్ నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం



**నెల్లూరు అర్బన్ అక్టోబర్ 14, ప్రభాతవార్త** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున జన జీవనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల ప్రభావం చేపట్టిన ముందస్తు చర్యలపై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. అగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు కరుస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, పోలీసు అధికారులను అప్రమత్తం చేశామన్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు, పాఠశాలకు సోమవారం సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. 161 బోట్లు సముద్రంలో వేటకు వెళ్లగా అన్ని బోట్లను కూడా తిరిగి రప్పించి, 650 మంది మత్స్యకారులను సురక్షితంగా వెనక్కు రప్పించినట్లు కలెక్టర్ చెప్పారు. అల్పపీడనం తుపానుగా మారితే ప్రజలను సురక్షితంగా తరలించేందుకు 146 పునరావాస కేంద్రాలను పరిశీలించనట్లు చెప్పారు. ఒకటి, రెండు రోజుల్లో అవసరాన్ని బట్టి 9 మండలాల్లో 42 గ్రామాల్లో ఈ కేంద్రాల ఏర్పాటుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ



**ఉలవపాడు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఉలవపాడు మండలంలో లోతట్టు ప్రాంతాలకు కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ సోమవారం సందర్శించారు. ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ పరిధిలోని మర్రిచెట్ల సంఘం గిరిజన కాలనీలో ఆమె పర్యటించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తాయని మీరు తుఫాన్ షెల్టర్‌కు వెళ్లడానికి సంసిద్ధంగా ఉండాలని ఆమె గిరిజనులను కోరారు. వర్షాలు ఎక్కువగా కురిస్తే ఇళ్లల్లోకి వర్షపు నీరు వస్తుందని, అందువలన కరేడు పంచాయతీ పరిధిలోని బాలకోటయ్య గిరిజన సంఘంలో తుఫాన్ షెల్టర్ ఉందని అది మీకు సరిపోతుందని అక్కడ అన్ని వసతులు ఏర్పాటు చేశామని గిరిజనులకు ఆమె తెలిపారు. అలాగే బాల కోటయ్య సంఘంలోని తుఫాన్ షెల్టర్‌ను ఆమె పరిశీలించారు. రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఉలవపాడు తహశీల్దార్ లావణ్య మండలంలోని లోతట్టు ప్రాంతాలను ఆమె పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**చేజర్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త** తుఫాన్ ప్రభావంతో నెల్లూరు జిల్లాకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పెన్నానది పరీవాహ ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ అధికారిని బి.పావని తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆర్డిఒ పావనీ సంగం సర్కిల్ ఇనస్పెక్టర్ వేమారెడ్డితో కలిసి చేజర్ల మండలంలోని ఎన్జ్ అగ్రహారం,పుల్లనీళ్ళపల్లి ,ఉలవపల్లి ,కొట్టాలు గ్రామాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేశారు. పెన్నానది ముంపు ప్రాంతాల ప్రజలు భారీ వర్షాలు పడుతున్న నేపద్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ ప్రభాకర్ తదితరులున్నారు.

## కావలి మండలంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం





కావలి రూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కావలి రూరల్ మండలంలో సోమవారం ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఆర్డీవో వంశీకృష్ణలు అధికారులను, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. తీర ప్రాంతంలోని మత్స్యకారులు ఎవరూ కూడా సముద్రంలోకి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో వంశీకృష్ణ తుమ్మలపెంట సముద్ర తీరాన్ని పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో వరద ముంపు ప్రాంతాలు,లోతట్టు ప్రాంతాల్లో సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది కూడా అందుబాటులో వుండి ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. కావలి మండల సముద్ర తీర ప్రాంతంలో అలల ఉధృతి, ఎటువంటి ఆటుపోట్లు లేకుండా ప్రశాంతంగా వుంది. సముద్ర తీర ప్రాంతాన్ని తహశీల్దార్ శ్రావణ్‌కుమార్, మెరైన్ ఎస్ఐ దాసరి ప్రసాద్, మండల స్థాయి అధికారులు పరిశీలించారు.

## లోతట్టు గ్రామాల్లో తహశీల్దార్ బృందం పర్యటన



**మనుబోలు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్య ఆధ్వర్యంలో సోమవారం లోతట్టు గ్రామాల్లో పర్యటించారు. విపత్తు నిర్వహణ సంస్థ జిల్లా కలెక్టర్, ఆర్డీఓ ఆదేశాల మేరకు తహశీల్దార్ సుబ్బయ్య అల్పపీడనం భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. మనుబోలు చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీ సంఘం దేవాలయం వద్ద గిరిజన కాలనీ లోతట్టు గ్రామాల్లోని కొలనుకుదురు, కట్టువపల్లి, బద్వేలు వెంకన్నపాలెం గ్రామాల్లో భారీ వర్షాలకు, పిడుగు పాటుకు సమయాల్లో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. తహశీల్దార్ వెంట వీఆర్వో నాగార్జునరెడ్డి, మనుబోలు ఈవో గరుడయ్య, వీఆర్వో బల్లి శ్రీను, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో బ్రాందీ షాపులను దక్కించుకున్న అదృష్టవంతులు వీరే

**మనుబోలు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** మనుబోలు మండలంలో మూడు షాపులకు కలిపి 73 మంది కోటి 46 లక్షలు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో షాపు నెంబరు 40కి 24 మంది దరఖాస్తు చేసుకునగా లక్ష్మీనరసింహపురానికి చెందిన క్రరియావుల మురళి నాయుడు దక్కించుకున్నారు. షాప్ నెంబరు 41కి 24 మంది దరఖాస్తు చేసుకోగా మడమనూరుకి చెందిన కటికాల వెంకటేశ్వర్లు దక్కించుకున్నారు. షాపు నెంబరు 42కి 25 మంది దరఖాస్తు చేసుకోగా మొత్తుకురికి చెందిన కలిచేటి శేఖర్‌రెడ్డి దక్కించుకున్నారు.

## తుఫాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

**ఉలవపాడు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** తుఫాన్ హెచ్చరికల నేఎనధ్యంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉలవపాడు ఎస్సై అంకమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకి రాకుండా ఇళ్లలోనే ఉండాలని వారు ప్రజలను కోరారు. గ్రామాల్లో ఎక్కడైనా వాగులు పొంగడం వంటి పరిస్థితి ఏర్పడిన పొంగే వాగులు ఉంటే ముందుగానే తమకు సమాచారాన్ని 9121102205 ఈ నెంబరుకు తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు.

## సముద్రంలో వేటకు వెళ్లొద్దు

బిట్రగుంట,అక్టోబర్14,ప్రభాతవార్తఃతుఫాను,బారీవర్షాల నేపద్యంలో మత్యకారులు సముద్రంలోకి చేపలవేటకు వెళ్లొద్దని బిట్రగుంట ఎస్ఐ బోజ్య హెచ్చరించారు.మండలంలోని తీరప్రాంతాలలో సోమవారం జిల్లా ఎస్పి కృష్ణకాంత్,డివిజనల్ సర్కిల్ పోలీసు అధికారుల ఆదేశాలమేరకు విస్తృతంగ పర్యటించి సముద్రంలోకి వేటకు జాలర్లు వెళ్ళకుండ అప్రమత్తం చేశారు.అవసరమైతే ముందస్తుగ పునరావాస కేంద్రాలకురావలసి వుంటుందని గ్రామకాపులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.సోమవారం మండలంలో 56.6మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

## అధికారులు తప్పనిసరిగా వారి హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలి



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త** రాబోయే 48 గంటలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆర్‌డిఓలు, జిల్లా అధికారులతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫిరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ మండల గ్రామ స్థాయి అధికారులు తప్పనిసరిగా వారి హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం మరో రెండు రోజులు భారీ వర్షాలు, గాలులు వీచే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముంపుకు గురయ్యే ప్రాంతాలు ఉంటే అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. గాలులుకు చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోయే అవకాశం ఉంటుందని, వాటిని వెంటనే పునరుద్ధరించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గాలులకు పడిపోయే అవకాశం ఉన్న హోర్డింగ్‌లను తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఒక్క ప్రాణనష్టం కూడా ఉండకూడదన్నారు. కావలి, కొడవలూరు మండలంలో లోతట్టు ప్రాంతాలకు చెందిన కొద్ది మందిని తరలించి పునరావాస కేంద్రాలకు తరలించి భోజన వసతి ఏర్పాటు చేశామని కావలి ఆర్‌డిఓ కలెక్టర్‌కు వివరించారు. ఇతర డివిజన్‌లలో అప్రమత్తంగా ఉన్నామని ఆర్‌డిఓలు వివరించారు.

## జలదంకిలో భారీ వర్షం

**జలదంకి, అక్టోబర్14, ప్రభాతవార్తః**జలదంకి మండలంలో సోమవారం బారీవర్షం కురిసింది.దీంతో రైతన్నల ముఖాలలో ఆనందం తాండవిస్తుంది.ఆదివారం అర్ధరాత్రినుంచి ప్రారంభమైన వర్షపు జల్లులు రోజంతా ఎడతెరిపి లేకుండ కురుస్తూనే వున్నాయి.వర్షపాతం 87.4 మిల్లీ మీటర్లగనమోదైంది.వర్షపు నీటితో వాగులు వంకలు జలకళను సంతరించుకున్నాయి.పొలాల కయ్యలలో ఎటుచూసిన నీరు తాండవిస్తుంది.తుఫాను బారీ వర్షాల నేపద్యంలో రాబోయే మూడు,నాలుగు రోజులు మరింతగ వానలు పడతాయని వాతావరణశాఖ హెచ్చరికల నేపద్యంలో అధికారులు అన్నివిధాలుగ అప్రమత్తమై వున్నారు.ఈపరిణామాలతో కర్షకులు వ్యవసాయానికి ఈయేడు సాగునీటి ఇబ్బందులు వుండక పోవచ్చని అంచనాలువేస్తున్నారు.నారుమడులను సిద్ధంచేసే పనిలో నిమగ్నమై వర్షాలు వెలసిన అనంతరం విత్తన చల్లకాలు చేయాలని అనుకుంటున్నారు.చాలా కాలంఅనంతరం బారీ వర్షాలు కురుస్తుండడం మంచిపరిణామంగ వారు సంబరపడుతున్నారు.

## నేడు ఎంఎల్ఏ రాక

వరికుంటపాడు,అక్టోబర్14,ప్రభాతవార్తఃపల్లె పండుగ కార్యక్రమంలో భాగంగ వరికుంటపాడు మండలంలో ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్లసురేష్ మంగళవారం పర్యటించనున్నారని తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు తెలిపారు.ఈకార్యక్రమంలో భాగంగ ఉదయం పది గంటలకు నార్త్ కోండాయపాళెం పంచాయతి పరిధిలోని ధర్మవరం గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన అలాగే ఎస్‌సి కాలనీలోవాటర్ ప్లాంటును ప్రారంభిస్తారన్నారు.అనంతరం వరికుంటపాడు పంచాయతిలోని కనియంపాడు గ్రామంలో సిసిరోడ్లకు శంకుస్తాపన చేస్తారనితెలిపారు.కావున మండలంలోని తెలుగుదేశం,బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కలిగిరిలో జోరు వర్షం





**కలిగిరి, అక్టోబర్14, ప్రభాతవార్త;** తుఫాన్ కారణంగా కలిగిరి మండలంలో సోమవారం జోరు వర్షంపడింది. దీనితో వాగులు వంకలు పొర్లగా జనజీవనం కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈవానలు వల్ల పెద్దగా ప్రమాదాలే జరగకపోయినా కాలనీల్లోకి నీరు చేరడంతో కొంత ఇబ్బందులు పడ్డారు. అదికారులు ఎప్పటికప్పుడు తుఫాన్ ప్రబావాన్ని అంచనా వేస్తున్నారు.మండల కేంద్రమైన కలిగిరి వెంకనపాలెం యస్సీ కాలనీలోకి నీరు చేరడంతో పంచాయితీ శిబ్బంది, అధికారులు జెసిపిల సహాయంతో నీటిని ఇతర మార్గాలను మళ్లించారు.సోమవారంవచ్చిన తుఫాన్‌వల్ల మెట్టపైర్లు ఊపిరి పోసుకున్నాయి.ఇప్పటికే రైతులు తమ పొలాల్లో మినుముపంట వేసి వానలకోసం ఎదురు చూస్తున్న తరుణంలో ఈ తుఫాన్ పంటలకు ప్రాణంపోసిందనే చెప్పాలి. అదేవిధంగా మిరపనారు, పొగనారుమళ్లుకుకూడా ప్రాణంపోసింది ఈవాన. ఇక మండలంలో విస్తారంగావేసిన జామాయిల్ పంటకు ఈ వాన వల్ల మంచేజరిగింది. ఏదిఏమైనప్పటికీ ఇప్పటివరకూ కురిసిన వాన ప్రజలకు, పశువులకు తాగునీటిబాద తీర్చింది.కాగా తుపాన్ ప్రభావంతో వాగులు వల్ల ప్రమాదం జరుగుతున్న ప్రాంతంలో రెవిన్యూ శిబ్బంది పరిశీలించారు.

## తుఫాను,భారీవర్షాల నేపద్యంలో అప్రమత్తంగ వుండండి




**బిట్రగుంట, అక్టోబర్14, ప్రభాతవార్తః**తుఫాను,బారీవర్షాల నేపద్యంలో మండల అదికార యంత్రాంగం అప్రమత్తంగ వుండాలని తహసిల్‌దార్ సురేష్‌కుమార్ ఆదేశించారు.మండల తహసిల్‌దార్ కార్యాలయంలో సోమవారం తుఫాను,బారీవర్షాల నేపద్యంలో గ్రామాలకు నియమించినప్రత్యేక మండలస్థాయి అదికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగ మాట్లాడుతు తుఫాను ప్రభావంవల్ల మండలంలో అదిక వర్షపాతం నమోదయ్యే అవకాశం వుందని దానికోసం ముందస్తుగ ఆయాశాఖల అదికారులు తీసుకోవలసిన చర్యలగూర్చి చర్చించారు.సమావేశంలో మండలపరిషత్ పాలనాదికారి ఆర్ గోవిందరావు,వివిద శాఖల అదికారులు పాల్గొన్నారు.

## తుఫాను,భారీ వర్షంల నేపద్యంలో అధికారులతో సమీక్ష



**జలదంకి, అక్టోబర్14, ప్రభాతవార్తః**ప్రస్తుతం కురుస్తున్న బారీ వర్షాలు,తుఫాను నేపద్యంలో మండలంలోని అన్నిశాఖల అధికారులతో సోమవారంతహసిల్‌దార్ ప్రమీల,ఎంపిడిఒ బ్రహ్మయ్యలు సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈసందర్భంగ ఆయా శాఖల పరిదిలో వున్న పూర్తి సమాచారాన్నితీసుకొని చేపట్టవలసిన జాగ్రత్తలను గూర్చి వివరించారు.ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు అందరు అప్రమత్తమై తగువిదంగ యుద్ధప్రాతిపదికగ సంసిద్ధంగ వుండాలని పిలుపునిచ్చారు.లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు వంటివాటిపై వేగంగ స్పందించాల్సి వుంటుందని స్పష్టంచేశారు.ఈసమావేశంలో ఎస్ఐ లతీపున్నీషా.ఎంఇఒ శ్రీధర్,తదితర అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షం.. సిమెంట్ రోడ్డుపై ప్రవహించిన నీరు



కోవూరు,అక్టోబర్14 ప్రభాతవార్త : కోవూరులో సోమవారం తెల్లవారు జాము నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మురుగు కాలువలు సైతం పొంగి సిమెంట్ రోడ్లపై నీరు ప్రవహించాయి. మండలంలోని పలు కాలనీల్లో రోడ్డు పాదాచారులు సైతం నడిచేందుకు వీలు లేకుండా వర్షపు నీటితో నిండిపోయాయి. కొన్ని పంచాయతీ కాలువలు ఆశించిన మేర పూడిక తీయకపోవడంతో మురుగునీరు అంతా రోడ్డుపై ప్రవహించిన దుర్గంధభరింతంగా మారింది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి మురుగు కాలువలు పూడిక తీసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అకాల వర్షంతో పోలీస్ శాఖలో ఇబ్బందులు



**కోవూరు,అక్టోబర్14 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో సోమవారం తెల్లవారు జాము నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన అకాల వర్షానికి కోవూరు తాలూకా కార్యాలయ ప్రాంగణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు తడిసి ముద్దయ్యాయి. స్థానిక కోవూరు పోలీస్‌స్టేషన్‌లో కంప్యూటర్ విభాగంలో ఉన్న కంప్యూటర్లకు వర్షపు నీరు పడకుండా ప్లాస్టిక్ పట్టలు కప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ భవనం నిర్మించి 117 సంవత్సరాలు దాటింది. దీంతో పైభాగంలో అక్కడక్కడ మరమ్మతులకు గురై వర్షపునీరు నేరుగా కార్యాలయంలో పడుతుంది. ఫలితంగా ఈ కంప్యూటర్లను కాపాడుకునేందుకు ప్లాస్టిక్ పట్టలు కప్పుకునే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఈ పాత భవనాలకు మరమ్మతులు కానీ లేదా నూతన భవన ఏర్పాట్లకు ప్రతిపాదనలు తయారీకి సిద్ధం చేయాలని పలువురు కోరుతున్నారు.

## నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు

ఫోటోలు : నంద మాల్యాద్రి



## 16న పిజి సెంటర్‌లో జాబ్ మేళా

**కావలి రూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు, సీడాప్ సంయుక్తంగా ఈ నెల 16వ తేదిన విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి పిజి సెంటర్ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎపిఎ స్ఎస్‌డిసి జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయమ్, జిల్లా ఎంప్లామెంట్ ఆఫీసర్ విజయ్‌కుమార్, కావలి పిజి సెంటర్ ప్రిన్సిపాల్‌లు సోమవారం తెలియజేశారు. ఈ జాబ్‌మేళాలో ఫ్లిప్‌కార్డ్స్, మెడ్‌ప్లెక్స్, శ్రీరామ్‌ఫైనాన్స్, ఇన్నోవా సార్స్ కంపెనీలు ఇంటర్వ్యూలో నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్‌ఎస్‌సి నుండి డిగ్రీ, ఐటిఐ, డిప్లమో చదివిన జిల్లాలోని నిరుద్యోగ యువత తమ ఆధార్ జెరాక్స్, బయోడేటా, రెస్యూమ్ తీసుకుని జాబ్‌మేళాలో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 6301543185, 7286822789 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## దివ్యాంగుల కాలనీని చుట్టుముట్టిన వర్షపు నీరు



**కావలి రూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు దివ్యాంగుల కాలనీని తుఫాన్ కారణంగా సోమవారం కురిసిన భారీ వర్షానికి వర్షపు నీరు చుట్టుముట్టింది. ఈ నీరు దివ్యాంగుల ఇళ్లలోకి చేరడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీ ఏర్పడి కొన్ని సంవత్సరాలైనా దివ్యాంగుల మీద కనికరం కూడా చూపకుండా రోడ్లు, డ్రైన్లు, విద్యుత్, నీటి వసతి లాంటి మౌళిక వసతులు కూడా అధికారులు కల్పించిన పాపానపోలేదు. చిన్న వర్షానికే కాలనీలోకి నీరు వచ్చి ఎటూ వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు మాట్లాడుతూ ఈ కాలనీ ఏర్పడినప్పటి నుండి గత పాలకుల చుట్టు తిరిగి కాలనీకి మౌళిత వసతులు కల్పించాలని మొరపెట్టుకోవడం జరిగిందన్నారు. దివ్యాంగుల అనే కనికరం కూడా లేకుండా ఈ కాలనీని పట్టించుకునే నాధుడే లేడని తెలిపారు. ఈ కాలనీలో సరైన రోడ్లు, డ్రైన్లు లేనందున చిన్నపాటి వర్షానికే ఇళ్లలోకి నీరు వచ్చి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కరెంట్ వసతి కూడా లేక రాత్రి పూట పాములు కూడా సంచరిస్తున్నాయని దీంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటూ జీవిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా దివ్యాంగుల మీద దయ వుంచి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఆర్డీవో వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, ఎలక్ట్రికల్ డిఇలు పరిశీలించి కాలనీలో సహాయ చర్యలు చేపట్టి దివ్యాంగులను ఆదుకోవాలని కోరారు.

## వర్షం కారణంగా పల్లె పండుగ కార్యక్రమాలు రద్దు

**బిట్రగుంట, అక్టోబరు 14 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించనున్న పల్లె పండుగ కార్యక్రమాలు తొలి రోజు సోమవారం రద్దయినాయి. వర్షాలు తగ్గుముఖం పడితే ఈ కార్యక్రమం కింద డ్రైన్ల నిర్మాణం, సిమెంట్ రోడ్డు నిర్మాణాలు వంటి వాటికి శంఖుస్థాపన నిర్వహించి వంద రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన విషయం విధితమే.

## చెంచులక్ష్మీపురంలో మహాకుంభ స్థాపన



**బిట్రగుంట, అక్టోబరు 14 ప్రభాతవార్త** బోగోలు మండలం బోగోలు మేజర్ పంచాయతీలోని చెంచులక్ష్మీపురం గ్రామంలో శ్రీ సీతా లక్ష్మణ హను మత్ సమేత శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభం, నవగ్రహ ప్రతిష్ట కార్యక్ర`మాల్లో భాగంగా రెండో రోజు సోమవారం మహా కుంభస్థాపన, అగ్ని ప్రతిష్ట దాన్యాధివాసము, హో మ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాలు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి సుధా కర్‌రావు దంపతుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. నూతన ధ్వజస్తంభం, నవగ్రహాల ప్రతిష్ట ఈ నెల 16వ తేది నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు పసుపులేటి సుధాకర్‌రావు దంపతులు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే దగుమాటిని కలిసిన డ్వామా పిడి గంగాభవానీ



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని సోమవారం డ్వామా పిడి గంగాభవానీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే దగుమాటిని సత్కరించి పూలమొక్క అందజేశారు.

## తీర ప్రాంతాల ప్రజల పట్ల అప్రమత్తం : డాక్టర్



**విడవలూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** మండలం రామతీర్ధం ప్రభుత్వ వైద్యశాల పరిధిలో ఉన్న తీర ప్రాంతాల గ్రామాల ప్రజల పట్ల నిర్లక్ష్యం తగదు. తుఫాన్ హెచ్చరికలకు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ అమర్నాథ్ రెడ్డి సిబ్బందిని ముందుగా అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్, అధికారులు ఆదేశాల మేరకు ప్రజలకు అవసరమైన చికిత్సతో పాటు మందులు సిద్ధంగా ఉన్నాయన్నారు. తుఫాన్ వలన తీర ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని నిర్లక్ష్యం చేరాదని సూచనలు సలహాలు అందించారు.

## తుఫాన్ ప్రభావంపై అత్యవసర సమావేశం



**బుచ్చి అక్టోబర్ 14 ప్రభాతవార్త** తుఫాన్ ప్రభావంతో బుచ్చిరెడ్డిపాళెం మండలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు ముంద జాగ్రత్త చర్యగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీహరి, సిఐ శ్రీనివాసులురెడ్డి, ఎస్ఐ సంతోష్‌రెడ్డి అత్యసర సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని లోతట్లు ప్రాంతాలలో ప్రజల్ని అప్రమత్తంగా చేయాలని గ్రామస్థాయి అధికారులకు సూచించారు. పెన్నానది పక్కనే ఉన్న ప్రజలు పశుల్ని తీసుకొని నదిలోకి వెళ్లకుండా చూడాలని అన్నారు. ఇరిగేషన్ అధికారులు చెరువుల పరిస్థితిని గమనించి పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని అన్నారు. ట్రాన్స్‌కో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆరోగ్యశాఖ వారు గ్రామాలో గర్భిణి స్త్రీలను గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని చెప్పారు. తహసిల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితులలో 8886875973 మెంబర్‌కి పోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామా కార్యదర్శులు, విఆర్ఒలు, అన్నిశాఖల అధికారులు పాల్గోన్నారు.

## దగదర్తి మండలంలో రెండు మద్యం షాపులు కేటాయింపు

**దగదర్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త** దగదర్తి మండలంలో లాటరీ పద్దతి ద్వారా ఇద్దరు వ్యక్తులకు మద్యం షాపులు కేటాయించారు. నాపా వెంకటేశ్వర్లు నాయుడు, వేమన సుభాషినిలకు ఈ మద్యం షాపుల లైసెన్సులు దక్కాయి.

## కావలిలో ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షం



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** కావలిలో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం పడుతూనే వుంది. పట్టణంలో మురికి కాలువులన్నీ పొంగిపొర్లి రోడ్ల మీద పరుగులు తీస్తున్నాయి. పట్టణంలోని పలు రోడ్లలో నీరు నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పట్టణంలోని పలు కార్యాలయాల లోపలకు వెళ్లాలంటే మురికినీరు, వర్షపు నీరును దాటుకుని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. పలు రోడ్లలో నీరు నిలిచిపోవడంతో ప్రజలు, వాహనచోదకులు నానా యాతనలు పడుతున్నారు. కొన్ని ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ జెసిబితో నీరు పక్కకు మళ్లించారు. కావలి పట్టణం, మండలంలో ఈ వర్షాలకు పెద్దగా ఇబ్బంది అంటూ లేదని, అయినా అప్రమత్తంగా వున్నామని వివిధ శాఖల అధికారులు చెబుతున్నారు.

**250 మందిని పాఠశాలలకు తరలింపు...** కావలి పట్టణంలోని మందాటి చెరువు, మర్రిచెట్టు సంఘం తదితర ప్రాంతాలలో నివసిస్తున్న 250 మందిని సోమవారం వివిధ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ ప్రజలు తుఫాన్ వర్షాలకు అప్రమత్తంగా వుండాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. ఈ వర్షాలకు అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి నేతలు సిద్దంగా వుంటూ ప్రజల్ని ఆదుకోవాలన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది గ్రామ సచివాలయం వద్ద అందరికి అందుబాటులో వుండాలన్నారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కావలి నియోజకవర్గంలోని మండల కేంద్రంలో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి ఎవరికి ఏ కష్టం వచ్చినా సకాలంలో ఆదుకునే విధంగా సచివాలయ ఉద్యోగులు, టిడిపి పార్టీ నేతలు సిద్దంగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు.

## బ్రహ్మదేవం గిరిజన కాలనీలో పర్యటించిన టిడిపి నాయకులు



**ముత్తుకూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలంలోని బ్రహ్మదేవంలోని సర్వేపల్లి ఐటి విభాగ నాయకులు స్థానిక నాయకుడు తిరుములశెట్టి సతీష్ నాయుడు బ్రహ్మదేవం గిరిజన కాలనీలో పర్యటించారు. అనంతరం లింగయ్యపాలెం అరుంధతి వాడ, బ్రహ్మదేవం మెయిన్, గురవయ్య శాల డ్రైనేజీ వ్యవస్థ వల్ల ఇబ్బందులు వుండడంతో రోడ్డులో నీళ్ళు నిల్వ ఉండడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బంది పడకుండా స్వంత నిధులతో లెవలింగ్ పనులను సతీష్ నాయుడు చేపట్టారు. ఈ లెవలింగ్ పనులను పంచాయితీ కార్యదర్శి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సతీష్ నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ సహకారంతో బ్రహ్మదేవం పంచాయితీని అభివృద్ధి చేసుకుంటామని ఆయన అన్నారు. గత ఎన్నికల ముందు లింగయ్యపాలెం, అరుంధతి వాడ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని సోమిరెడ్డి కోడలు శృతి రెడ్డి ఎన్నికల్లో పర్యటించినప్పుడు లింగయ్యపాలెం, అరుంధతి వాడ గ్రామస్తులు తమకు డ్రైనేజ్ వ్యవస్థ అధ్వానంగా ఉందని ఆమె దృష్టికి తీసుకెళ్లారని ఈ విషయాన్ని పంచాయితీ కార్యదర్శి లెనిన్ దృష్టికి తీసుకెళ్లామని వెంటనే అధికారులతో మాట్లాడి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని సెక్రటరీ తెలిపారు. సొంత నిధులతో మట్టి లెవలింగ్ చేసిన సతీష్ నాయుడును గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట దాసరి శివప్రసాద్, నాటారు నాగేంద్ర, అత్తిపాటి సురేష్, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళద్దు :తహశీల్దార్



**ముత్తుకూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** బంగాళాఖాతంలో అల్పపీడనం ఎక్కువగా ఉండడంతో మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళొద్దని తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఎంపిడిఒ నాగమణి, ఈవోఆర్డితో కలిసి కృష్ణా పట్నం సముద్ర తీరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తుఫాను హెచ్చరిక నేపథ్యంలో అధికారులను అంతా అప్రమత్తం చేసామని లోతట్టు ప్రాంతాల్లో జలదిగ్బంధం గురి కాకుండా తగు చర్యలు చేపట్టామని, మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళొద్ధని, వెంటనే సమాచారం ఇచ్చి రప్పించాలని ఆయన అన్నారు. గ్రామాల్లో అధికారులు పర్యవేక్షించాలన్నారు. వారి వెంట విఆర్ఓ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల తలపిస్తున్న పొలాలు



**విడవలూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** వాతావరణ కేంద్రం భారీ వర్షాలు కురవడం జరుగుతుందని చెప్పిన విధంగా మండలంలో ఆదివారం అర్ధరాత్రి నుండి గాలులతో వర్షం కురపడం జరిగింది. కొన్ని గ్రామాల్లో వీధులు నీట మునిగాయి అలాగే పార్లపల్లి గ్రామంలో సైడ్ కాలువల్లో పూడిక తీయక వర్షం వలన కాలువలు పొంగి ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరడం జరిగింది. వర్షపు నీటిని గిన్నెలతో ఆ కుటుంబ సభ్యులు తోడుకున్నారు. మరోవైపు పొలాలు వర్షపు నీటితో చెరువులను తలపిస్తున్నాయి. రానున్న రెండు రోజుల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

## మండల అధికారుల సమావేశం



**విడవలూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** తుఫాన్ హెచ్చరికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం జరిగిందని తహశీల్దార్ చంద్రశేఖర్ సోమవారం తెలియజేశారు. ప్రతి అధికారి వర్షం పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయాలి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరమైన చోట తగిన ఏర్పాట్లు కల్పించడానికి సిద్ధంగా ఉండాలని తహశీల్దార్ తెలియజేశారు. 16వ తేది వరకు తుఫాన్ హెచ్చరికలు ఉంటాయి. ప్రతి తుఫాన్ షెల్టర్లను పరిశీలన చేస్తూ ముందంజ జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నగేష్ కుమారి, ఎస్ఐ నరేష్, పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు సహకరించాలి

బహిరంగ వేలం ప్రకటన
శ్రీ శివ కామాక్షి పాన్ బ్రోకర్స్, P.B.L.No:5/97-98 దా॥ రామయ్య సంధు, బుచ్చిరెడ్డిపాళెం వారి తాలూకు కాల పరిమితి గడిచినప్పటికి తే 27-12-18 ది నుండి తే 21-06-22 ది వరకు గల విడిపించని వద్దులు తే 15-10-24 ది ఉదయం 10 గం॥ల నుండి దా॥ రామయ్య సంధు, బుచ్చిరెడ్డిపాళెంలో బహిరంగము గా వేలము జరుపబడును.
పువ్వాడ కోటేశ్వర రావు,
ప్రభుత్వం నియమించిన వేలందారు,
3-13-22 బి, గుర్రం వారి వీధి, కావలి - 524 001



**విడవలూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** మండలం తీర ప్రాంతాలను స్థానిక ఎంపిడివో నగేష్ కుమారి సోమవారం మత్స్యకారుల గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రెండు రోజుల్లో వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తుఫాన్ షెల్టర్‌లను పరిశీలించి మత్స్య కారులతో మాట్లాడారు. రామచంద్రాపురం, రామతీర్థం, పొన్నపూడిపెద్దపాలెం, కొత్తూరు, లక్ష్మీపురం గ్రామాల్లో ఉన్న తుఫాన్ షెల్టర్‌లను పరిశీలించి గిరిజనులు కుటుంబాలకు వర్షం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ఏఈ జగదీష్, పంచాయితీ కార్యదర్శులు సుమంత్, కృష్ణయ్య, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి మా లక్ష్యం : కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారు. నెల్లూరు రూరల్‌లో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఆమంచర్ల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఆమంచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయిలు నిధులతో డ్రైన్‌లకు, సిసి రోడ్లుకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వారం రోజులపాటు ఈ పల్లె పండగ కార్యక్రమం ఉంటుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 గ్రామాల్లో 2 కోట్ల రూపాయిలు నిధులతో రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నామన్నారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారని టిడిపి నాయకులు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయటమే మా జెండా అజెండా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ బి. గంగా భవాని, ఎంపిడివో శైలేంద్ర బాబు, క్లస్టర్ ఇన్చార్జి జలదంకి సుధాకర్, శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం మాజీచైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎంపిపి బూడిద విజయ్ కుమార్ యాదవ్, సర్పంచ్ కందుకూరు రమణమ్మ, ఎంపిటిసి సాదినేని హనుమాయమ్మ, జడ్పి కోఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు, ఉప సర్పంచ్ మల్లినేని వేణు నాయుడు, టిడిపి నాయకులు సాదినేని వెంకటేశ్వర్లు, నెట్టం చిరంజీవి నాయుడు, వాకా వెంకటేశ్వర్లు యాదవ్, దాసరి అశోక్, కొంగర శ్రీనివాసులు నాయుడు, గుంటూరు భాస్కర్ రెడ్డి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరులో జోరుగా వర్షం



**వింజమూరు, అక్టోబర్14ప్రభాతవార్త:**ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా వింజమూరులో ఎడతెరిపి లేకుండా జోరుగా వర్షం కురుస్తోంది. వర్షంతో ఇప్పటివరకు వర్షం లేకుండా పంటల సాగుకు నిరీక్షిస్తున్న రైతన్నలకు ఈ వర్షం మంచి ఉపశమనంగా ఉంది. పలు ప్రాంతాల్లో తాగునీటికి కష్టంగా ఉన్న సమయంలో ఈ వర్షం కురవడం ఆనందంగా ఉంది. ఈ వర్షంతో తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. రైతులు మాత్రం పంటసాగు సీజన్ అయిన తర్వాత ఈ వర్షం పడిందని , పంటసాగుకు అనుకూలంగా లేదని కొందరు రైతులు అభిప్రాయపడుతున్నారు. సాగుసమయంలో అనుకూలంగా వర్షం కురిస్తే రైతులకు ప్రయోజనం కలిగేదని, ఏది ఏమైనా ఇప్పటికైనా వర్షం కురిసిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ శ్రీనివాసరావ్



**మర్రిపాడు, అక్టోబర్14ప్రభాతవార్త:** మండలంలోని చం చులూరు, పడమటినాయుడుపల్లి గ్రామాల వద్ద కేతా మన్నేరు వాగు, సన్నవారి పల్లి వద్ద బొగ్గేరు వాగులను మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావ్ సోమవారం పరిశీ లించారు. తెల్లవారుజామున కురిసిన వర్షానికి కేతామ న్నేరు, బొగ్గేరు వాగులు ఉప్పొంగాయి దాంతో ఎస్ఐ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన తుఫాన్ ప్రభా వంతో పరిసరప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## లక్ష రూపాయల విలువైన బంగారంను అప్పగించిన కండక్టర్
## పలువురు ప్రశంసలు



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలు తన క్యాష్ పర్సును వదిలిపోవడంతో కండక్టర్ తన నిజాయితీతో ఆ పర్సును డిపో మేనేజర్‌కు అప్పగించి ప్రశంసలు అందుకున్నారు. కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు వివరాలు అందజేసి కండక్టర్ ఎన్.వెంకయ్యను అభినందించారు. అల్లూరు బస్సులో శ్రీహరికోట కుమారి అనే ప్రయాణికురాలు బస్సులో తన క్యాష్ పర్సు వదిలివెళ్లారు. ఈ బస్సు కండక్టర్ వెంకయ్య ఈ పర్సును గమనించి డిపోకు సమాచారం అందించారు. కావలి డిపో సూపరింటెండెంట్ (ట్రాఫిక్) యం.రామకృష్ణ పర్సులో వున్న ఆధారాల మేరకు ఆమెను పిలిపించి బస్సు కండక్టర్ వెంకయ్య, ఇతర సిబ్బంది సమక్షంలో పర్సులోని దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే బంగారం, 3 వేల 650 రూపాయల నగదును అందజేశారు. కండక్టర్ నిజాయితీని అందరు కొనియాడారు.

## వేడుకగా గంధమహోత్సవం





**బుచ్చి అక్టోబర్ 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని ఖాజానగర్‌లో వున్న ఆస్తానయో ఖాదరియో వద్ద నుండి మేళతాళాలతో పూలతో అలంకరించబడిన గుమ్మటంతో అతివైభవంగా గంధమహోత్సవం బయలుదేరి ఆస్తానయో చిప్తియాకు చేరుకుంది. ఈకార్యక్రమం పీఠాదిపతి ఖాజా అబుల్ ఇర్‌ఫాన్‌షా మహ్మమద్ అబ్దుల్ అజీజ్ ఖాలిది నాయకత్వంలో నిర్వహించారు. ఆధ్యాత్మిక సత్‌గురువు హాజరత్ జ(ర నవాజ్ మహబూబ్ రహమాన్ ఖాజా అబుల్‌ఫైజ్ వసూది హైదరాబాద్‌కి చెందిన వారి శిష్యబృందం అనేకమంది ఖాజనగర్‌లో వున్నారని వారు ఇక్కడ వారి పేరిట ఉర్సు చేస్తున్నారని అన్నారు. గంధమహోత్సవం కార్యక్రమాం మూడు రోజులు పాటు నిర్వహించన్నుట్లు తెలిపారు. పీఠాదిపతి అయిన ఖాజా అబుల్ ఇర్ఫాన్‌షా మహ్మమ్మద్ అబ్దుల్ అజీజ్ ఖాలిది నాయకత్వంలో అన్ని కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ గంధమహోత్సవంలో అనేక మంది ఆద్మాత్మిక గురువులు పాల్గోంటున్నట్లు పేర్కున్నారు. మూడు రోజులు పాటు ఖవ్వాలీలు,పాట కచ్చేరి, ఆధ్యాత్మిక సభ లు, పవిత్రగంధమైన ఖురాన్ పఠనం జరుగుతుందని చెప్పారు. అలాగే సహ పంక్తి బోజనాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలి పారు. ఖాజనగర్ ముంబాయి రహదారిలో వేడుకగా ఉరేగింపు నిర్వహించారు.

## విద్యుత్ పర్యవేక్షణకు నోడల్ అధికారులు

**నెల్లూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ సరఫరాకు ఎలాటి ఆటంకం కలగకుండా నిరంతర పర్యవేక్షణకు నియమించినట్లు ఎపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ కే.సంతోషరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఎస్‌పీడీసీఎల్ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య,నెల్లూరు,కడప,కర్నూలు, నంద్యాల,అనంతపురం, సత్యసాయి జిల్లాల పరిధిలో తుఫాన్ కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో విద్యుత్ పునరుద్దరణ పనుల పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. కడప సర్కిల్‌కు చీఫ్ జనరల్ మేనేజర్(ప్రాజెక్ట్స్, ఐటీ), పి.ఆయూబ్ ఖాన్, నెల్లూరు సర్కిల్‌కు చీఫ్ జనరల్ మేనేజర్(ఎనర్జీ కన్సర్వేషన్, క్వాలిటీ కంట్రోల్)కే.ఆదిశేషయ్య, తిరుపతి సర్కిల్‌కు చీఫ్ జనరల్ మేనేజర్(ఓఅండ్ఎం), డీఎస్ వరకుమార్, కర్నూలు సర్కిల్‌కు చీఫ్ ఝనరల్ మేనేజర్(ట్రైనింగ్) ఆర్.పద్మ, అనంతపురం సర్కిల్‌కు జనరల్ మేనేజర్(ఐటీ,శాప్)సీహెచ్ రామచంద్రరరావులను నోడలన ఆఫీసర్లుగా నియమించామన్నారు. సంస్థ పిధిలో సర్కిల్స్, డివిజన్స్ స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సరఫరా పునరుద్దరణ పనులను వేగవంతం చేయడం కోసం అధికారులు/ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు అందుబాటులో ఉండాలన్నారు. వర్షంకురుస్తున్న సందర్భాల్లో ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకవద్దని, లైన్ల కింద నిల్చోవద్దని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, లైన్లు తెగిపడటం లాంటి సంఘటనలను గుర్తించినట్లయితే తక్షణమే సమీపంలోని విద్యుత్ శాఖ అధికారులు సిబ్బందికి గాని, లేదా టోల్ ఫ్రీ నెంబర్లు 1912 లేదా 18004251553338కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా సంస్థ వాట్సప్ నెంబరు 9133331912 కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని సూచించారు.

## జోరువానలో పల్లె పండుగ కార్యక్రమానికి హాజరైన ఇంటూరి



**ఉలవపాడు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమానికి జోరువానలో సైతం పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉలవపాడు మండలం పెద్దపుట్టపు పాలెం గ్రామంలో 34.86 లక్ష రూపాయలు నిధులతో నూతన సీసీ రోడ్లు, చాకిచర్ల గ్రామంలో 30.53 లక్ష రూపాయలతో సీసీ రోడ్లు,చాగోల్లు గ్రామంలో రూ.27లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వంను అధికారంలోకి తీసుకువచ్చారని, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని పంచాయతీల మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా కందుకూరు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలకు మౌలిక వసతులు కల్పించుటకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, ఎంపీడీఓ విజయ, పంచాయతీ రాజ్ డీఈ వెంకటేశ్వరరావు, చాకిచెర్ల పెదపుట్టపుపాలెం, చాగొల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియం మల్లిఖార్జున, ఆవుల రఘు, తమ్మినేని శ్రీనివాసులు, నాయకులు పేయ్యాల అశోక్, సున్నపు రామకృష్ణ, ఆవుల జయరాం, రామ్మూర్తి, వాసు, సుదర్శన్ సాంబయ్య, సుదర్శి శ్రీను, చేతల భాస్కరరావు, కొప్పోలు రవి, కారసాల అంకపనాయుడు, వల్లూరి వెంకటరమణయ్య, వర్ధినేని శ్రీనివాసులు, వర్ధినేని వెంకటరావు, రాయపాటిమహేశ్వరరావు, కారసాల శ్రీను, కడియాల సుబ్బారావు, బీజేపీ, జనసేన నాయకులు అన్ని గ్రామపార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సిమెంట్‌రోడ్లకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కాకర్లసురేష్

**కలిగిరి, అక్టోబర్14, ప్రభాతవార్త;** ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ సోమ వారం కలిగిరి మండలంలో పలు అబివృద్ది కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెపండుగలో బాంగంగా కలిగిరి మండలంలోని శిద్దనకొండూరు, పోలంపాడు పంచాయితీలలో సిమెంటు రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్తాపనలు చేశారు. ఈసందర్బంగా గ్రామాలకు వచ్చిన కాకర్లను ప్రజలు మేలతాళాలతో స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలోపార్టీ మండల కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేని సత్కరించిన కావలి ఆర్డీవో వంశీకృష్ణ



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని సోమవారం కావలి నూతన ఆర్డీవో వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే దగుమాటిని సత్కరించి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజలకు జవాబుదారితనంగా వుంటూ తనకు, ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు. ఈ వర్షాలకు ఏ ఒక్కరు ఇబ్బందిపడ కుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## ఎమ్మెల్యేని కలిసిన సబ్‌రిజిస్ట్రార్ సుమలతారెడ్డి



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని సోమవారం కావలి నూతన సబ్ రిజిస్ట్రార్ సుమలతారెడ్డి మర్యాదపూర్వకంగాకలిశారు. ఎమ్మెల్యే దగుమాటిని సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే మా ట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించ డంతో పాటు అవినీతి రహిత సేవలు అందించాలని ఆమెను ఎమ్మెల్యే దగుమాటి కోరారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన ఎలక్ట్రికల్ ఎడిఇ



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని సోమవారం కావలి ఎలక్ట్రికల్ ఎడిఇ రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే దగుమాటిని సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలిస్తూ ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.

## మద్దూరుపాడులో ఎస్ఎస్ఆర్ కన్వెషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడులో తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సింగంశెట్టి పద్మావతి శ్రీదేవి, టిడిపి సీనియర్ నేత డాక్టర్ వెంకట రమణ దంపతులు నూతనంగా నిర్మించిన ఎస్ఎస్ఆర్ కన్వెషన్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే దగుమాటికి కన్వెషన్ యజమానులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అన్ని వసతులతో తక్కువ ధరకు అందరికి ఉపయోగపడేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. మంచి ఉన్నత స్థాయికి రావాలని నిర్వాహకులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నేతలు తిరివీధి ప్రసాద్, గంగినేని వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దగదర్తిలో ఊరేగింపు నిర్వహించిన దుర్గ భవానీలు



**దగదర్తి, అక్టోబరు 14ప్రభాతవార్త** దగదర్తి గ్రామంలో సో మవారం వందల సంఖ్యలో దుర్గ భవాని మాల ధరించిన స్వాములు ఇరుముడితో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు గ్రామం అంతా తిరిగి శివాలయానికి చేరుకుంది. అనంతరం స్వాములు విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయానికి తరలివెళ్లారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : తహసిల్దార్



**వింజమూరు, అక్టోబర్14ప్రభాతవార్త:** ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ పట్ల మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ హమీద్ తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుఫాన్ దృష్ట్యా ప్రజలకు ఎలాంటి కష్టం కలుగకుండా సమాయత్తమై ఉండాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన కార్యక్రమాల పట్ల దిశనిర్దేశం చేశారు. ప్రస్తుతం తుఫాన్ ప్రభావం వింజ మూరు, నెల్లూరు, గూడూరు ప్రాంతాల్లో అధికంగా ఉండడంతో వాతావరణ శాఖ సూచనలను పరిగణలోకి తీసుకొని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జలదంకిలో పల్లె పండుగ



**జలదంకి, అక్టోబర్14, ప్రభాతవార్త:** మండలంలో సోమవారం పల్లెపం డుగ కార్యక్రమం నిర్వహించారు. ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ఈపం డుగలో పాల్గొని పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. జోరువానలోను ఆయన పల్లె ప్రగతి పనులలో పాల్గొనడంవిశేషం. ముందుగ జమ్మలపాళెంలో రెండు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసి అనంతరం జలదంకి, 9వమై లు, చినక్రాకలలో శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు, కొణెదల పవన్‌కళ్యాణ్‌ల ఆద్వర్యంలో పల్లెల్లో వెలుగులు నింపేందుకు శరవేగంగతగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ రాజ్‌శాఖ డిఇ, ఎఇ, లతోపాటు పలుశాఖల అధికారులు, మండల కూటమినేతలు పలుగుంట మధుమోహన్‌రెడ్డి, వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, తిరుమలరెడ్డి, జమ్మలపాళెం సర్పంచ్ బుర్రి శ్రీవేణి, జలదంకిఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి, జనసేన ఉదయగిరి నియోజకవర్గ సీనియర్‌నేత నిమ్మలపల్లి రామచైతన్య తోట మురళి. వడ్డే వంశిశివారెడ్డి, మట్టెపు కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



**కోవూరు, అక్టోబర్14 ప్రభాతవార్త :** అల్పపీడనం, తుఫాన్ కారణంగా రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో కోవూరు మండలానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోవూరు తహసీల్దార్ నిర్మలా నందబాబా తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్నానది పరివాహక ప్రాంతాల్లో పూరి గుడిసెలు, తాటాకు ఇళ్లలో ఉండే ప్రజలను పునరావాస కేంద్రాలకు తీసుకెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వారికి కావాల్సిన భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఒక వేళ పెన్నానదికి వరద ముంపు వస్తే ఏయే ప్రాంతాలు ఇబ్బందులకు గురవుతాయో ఆయా ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు , సిబ్బంది మండల కేంద్రంలోనే అందుబాటులో ఉండాలన్నారు. ప్రధానంగా ఆర్‌అండ్‌బీ , విద్యుత్, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని ఒక ప్రాణ నష్టం కానీ, ఒక పశు నష్టం కానీ జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులకు 24/7 విధులను ఏర్పాటు చేయడం జరిగిందని, వారంతా ఫోన్‌లో అందుబాటులో ఉండాలన్నారు. ఇప్పటికే సున్నం , బ్లీచింగ్, క్లోరినేషన్ చేసేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పునరవాస కేంద్రాలను సిద్ధం చేసుకుని అవసరమైతే ప్రజలను అందులోకి తరలించేందుకు తగు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తుఫాన్ షెల్టర్‌లను పరిశీలన : జడ్పి సిఈవో



**విడవలూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త** మండలం తీర ప్రాంతంలో గ్రామాలను జడ్పి సిఈవో జె. జగన్ మోహన్ రావు సోమవారం తుఫాన్ షెల్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 48 గంటల్లో కూడా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సలహాలు ఇచ్చారు. తీరప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అనంతరం రామతీర్థం తుఫాన్ షెల్టర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నగేష్ కుమారి, కార్యదర్శి సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ హెచ్చరికలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### కావలి మాజీ ఎమ్మెల్యే



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కావలి నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా, సురక్షితంగా వుండాలని కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తుఫాన్ సమయంలో తీవ్రమైన పెనుగాలులు వీచే అవకాశం, పిడుగులు పడే ప్రమాదం వుంటుందన్నారు. అందుచేత పశువుల కాపరులు, రైతులు, ప్రజలందరూ అప్రమత్తంగా వుండాలన్నారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దన్నారు. చెట్ల కింద, కరెంటు స్తంభాల కింద వుండకుండా ఇంట్లోనే సురక్షితంగా వుంటూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కావలి నియోజకవర్గంలోని తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా వుండాలన్నారు. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కోరారు.

## అత్యవసర సమావేశం నిర్వహించిన ఎంపీడీవో



**ఉదయగిరి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అప్పాజీ పంచాయతీ శాఖ కార్యదర్శులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాకు తుఫాను ప్రభావం ఉండడంతో ప్రజలను అప్రమత్తం చేసి ప్రజలకు నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని ఉన్నత అధికారులు సూచించిన మేరకు పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో పర్యటించి పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు పశువులకు పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సోమవారం ఉదయం నుండి కుండపోతుగా కురుస్తున్న వర్షానికి పలుచోట్ల వాగులు వంకలు ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసుకొని ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో ఉదయగిరి మండలంలోని 17 పంచాయతీలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండండి : ఎంపి వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాకు భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచించారు. అధికారులు, సిబ్బంది ఎక్కడా ముప్పు వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షలు కురవనున్న నేపథ్యంలో చెరువులు, కాలువలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లోను బయటకి వెళ్లొద్దని సూచించారు. ముఖ్యంగా చెట్ల క్రింద, కరెంటు స్తంభాల కింద ఉండకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని చెప్పారు. తీర ప్రాంతాల్లోని ప్రజలు, మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. అధికారులు వర్షపు నీటి ప్రవాహానికి సంబంధించి ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే నివారణ చర్యలు చేపట్టేందుకు, ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

## పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నేతలు



**కోవూరు, అక్టోబర్14 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్యను మంగళగిరిలోని వారి నివాసంలో అఖిల భారత చేనేత విభాగం జాతీయ అధ్యక్షుడు బూదాటి రాధయ్య ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సోమా గోపాల్, గౌరవ సభ్యులు శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బాలాజీ, తదితరులు ఉన్నారు.

## భగవంతుడిని ధ్యానం ద్వారానే సులువుగా పొందవచ్చును



**సంగం అక్టోబర్ 14 ప్రభాతవార్త** సంగం తిరమనకొండపైన శ్రీరాజరాజేశ్వరీ జ్ఞానపీఠంలో లోక కళ్యాణం విశ్వశాంతి ధర్మ సంస్థాపనార్థం సమృద్ధి వర్షం పాడి పంటల కొరకు 45 రోజులు యజ్ఞం 12 వరోజు వైభవంగా జరిగింది. పీఠాధిపతులు రాజరాజేశ్వరానందస్వామి భక్తుల నుద్దేశించి ఆత్మబోధన చేశారు. పంచమాణువుల రూపంలో కనిపించకుండా అంతటా వ్యాపించివున్న భగవంతుడు 84 లక్షల జీవ రాసుల రూపంలో నామరూపాలతో వ్యక్తం అయినారని ప్రతి జీవ రాసులలో శివపార్వతులు పరిపూర్ణంగా ఉన్నారని శ్వాసవలన మాయలోపడి తన నుతాను గుర్తించలేకపోతున్నారని చెప్పారు.ప ధ్యానం వలన ప్రాణాయామం వలన ఆత్మజ్ఞానం కలుగుతుందన్నారు. ఈ శరీరం జీవుడని దీనిలోని వెలుగు ప్రకాశం, ఆత్మఈశ్వరుడు, దేవుడని ప్రతి ఒక్కడరుచెడుకర్మ చేస్తు శరీరం రోగగ్రస్తమౌతుందని మంచి కర్మచేస్తు ఆత్మానందం కలుగుతుందని స్వామి వివరించారు.

## పెనుబల్లిలో వర్షపు డ్రైన్ పూడికతీత



**బుచ్చి అక్టోబర్ 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి గ్రామ సచివాలయం పరిధిలో తుఫాన్ ముందస్తు చర్యలలో భాగంగా ఎస్‌సి కాలనీ నందు జెసిబి సహాయంతో కచ్చాడ్రై న్‌ను పూడిక తీయించి వర్షపు నీటిని సక్రమంగా పోయేటట్లు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య తెలిపారు. ఈకార్యక్రమాన్ని ఇఒపిఆర్ డి, గ్రామకార్యదర్శి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెంచలయ్య మా ట్లాడుతు ఈకాలువ పూడిక తీసినందువల్ల వర్షపు నీరు సజావుగా వెళుతుందని చెప్పారు.

## జగనన్న కాలనీలు పరిశీలించిన కమీషనర్



**బుచ్చి అక్టోబర్ 13ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో ముంపుకు గురైన జగనన్న కాలనీల్లో నగర పంచాయితీ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు బుచ్చిరెడ్డిపాళెం పెదూరు మంగలి కట్ట జగనన్న కాలనీలు రోడ్లన్ని జయమయమైయ్యాయి. ముంపు నివారణకు ముంపు నీటి కాలువ పనులను వేగవంతం చేయాలని కమీషనర్ సిబ్బందిని ఆదేశించారు. కాలనీ వాసులకు అందుతున్న సహాయక చర్యలు పారిశుద్ధ్య చర్యలను మెరుగు పరచుకోవాలని తక్షణమే వరదనీరు పోయే విధంగా చర్యలకు ఉపక్రమించాలని అన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు వరదకాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు

## జెండాదిబ్బలో వేడుకగా గంధమహోత్సవం



**సంగం అక్టోబర్ 14 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో వేడుకగా మేళతాళాలతో హజరత్‌గౌస్ ఆజాం దస్తగిరి వారి గంధమహోత్సవం ,హజరత్ ఖ్వాజా అబుల్ అతాహ్‌షాహ్ మొహమ్మద్ ఖాదర్‌భాష మొయినీ ఖాలిది వాజూదీ షంసీ చిష్టిపుల్ ఖాదరీ ఆద్వర్యంలో శిష్యబృందంతో ఇంటి దగ్గర నుండి వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సూఫి మతగురు వులు, భక్తు లు, పెద్దఎత్తున పాల్గొన్నారు. సహపంక్తి బోజనలకార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణా సంచినికాల్చారు. భక్తి గితాలాపన కార్యక్రమా న్ని నిర్వహించారు.

## కోవూరు ట్రాన్స్‌కో డివిజన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు



**కోవూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త** తుఫాన్ నేపధ్యంలో విద్యుత్‌శాఖ అప్రమ త్తమైందని ఏపిఎస్‌పి డిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ కె.సంతోష్‌రావు సూచనల మేరకు కోవూరు ట్రాన్స్‌కో డివిజన్‌లో 24 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని. ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజీనీర్ ఏ రమేష్‌చౌదరి తెలిపారు. ఈ మేరకు కార్యలయంలో ఆయన మాట్లాడుతు తుపాన్ కారణంగా డివిజన్ పరిధిలోని కోవూరు, బుచ్చి, ఇందుకూరుపేట విడవలూరు, కొడవలూరు ,సంగం మండలాల పరిధిలో విద్యుత్ సరఫరాకు ఏమైన అంతరాయం ఏర్పడితే కంట్రోల్‌రూంకి సమాచారం ఇవ్వాలని అన్నారు. వర్షం కురుస్తున్న సందర్భాలలో పై గ్రా మాలలోని ప్రజలు విద్యుత్ స్తంబాలు తాకవద్దని ఎక్కడ లైన్ల కింద నిలబడ వద్దని ఎక్కడైనా విద్యుత్ స్తంబాలు కూలిపోవడం, లైన్లు తెగిపోవడం వంటి సం ఘటనలు గుర్తిస్తే వెంటనే కంట్రోల్ రూం పోన్ నెంబర్ 9705200708 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఈ సందర్బంగా ఆయన కోరారు.